క్లుప్తంగా

పోలింగ్ స్టేషన్లలో వసతులు కల్పించాలి



తిరుమలగిరి పోలింగ్‌స్టేషన్‌లో అధికారులకు సూచనలు ఇస్తున్న ఎన్నికల పరిశీలకులు

తిరుమలగిరి : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ స్టేషన్లలో ఓటర్లకు అన్ని వసతులు కల్పించాలి, ఇంటింటికీ వెళ్లి ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలని ఎన్నికల పరిశీలకుడు బాల్ కిషన్ ముండా తెలిపారు. సోమవారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఈదులపర్రె తండా వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం కేంద్రాల్లో అన్ని వసతులు తప్పనిసరిగా ఉండాలని, ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే పూర్తి చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా క్షేత్ర స్థాయిలో ఓటరు స్లిప్పులు అందించాలని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరుగడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ

సూర్యాపేట : కాంగ్రెస్‌కు రోజురోజుకూ ఆదరణ పెరుగుతుందని పీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, రాష్ట్ర నాయకుడు పెద్దిరెడ్డి రాజా అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గట్టికల్ గ్రామానికి చెందిన తిరుమల్ రెడ్డి వ్యక్తిగత కారణాలతో దాడి చేస్తే ఆ విషయాన్ని కాంగ్రెస్‌కు అంటగట్టడం శోచనీయమన్నారు. 45 ఏళ్ల రాజకీయ జీవితంలో దామోదర్‌రెడ్డి మచ్చలేని వ్యక్తిగా ఉన్నాడని తెలిపారు. ఓడిపోతామనే భయంతోనే బీఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పోలగాని బాలు గౌడ్, కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, గోపగాని గిరి, కుందమల్ల శేఖర్, ఎస్సీ సెల్ టౌన్ ఇన్‌చార్జ్ డీఆర్, రెబల్ శ్రీను, జితేందర్, సాయి నేత, కమ్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



హైదరాబాద్‌లో రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

తిరుమలగిరి : తిరుమలగిరి మండలానికి చెందిన పలువురు నాయకులు సోమవారం హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో గందమల్ల వినోద్‌రావు, తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జంపాల రాజేష్, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పులిగిల్ల వీరమల్లు యాదవ్, సమాచార, పౌర సంబంధాల శాఖ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ రంగసాయిబత్, జేఏసీ నాయకులు సోమశేఖర్, సతీష్, భూషణ్, రాంబాబు, శ్రీను, నరేష్, సంపత్, వీరేందర్‌లతోపాటు దాదాపు 100 మంది ఓయూ పూర్వ విద్యార్థులు ఉన్నారు.

సామేల్‌ను గెలిపించాలి

మద్దిరాల : ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్‌ను ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కుక్కడంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మద్దెల భిక్షపతి, గుండ్ల కొమరయ్య, గ్రామ అధ్యక్షుడు మద్దెల రాములు, మాన్‌సింగ్, శిలివేరు సోమయ్య, కాశీం పాల్గొన్నారు.

తిరుమలగిరి : ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్‌కే ఎమ్మార్పీఎస్ మద్దతు ప్రకటించిందని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడు కందుకూరి సోమయ్య తెలిపారు. సోమవారం తిరుమలగిరిలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు, ముఖ్య కార్యకర్తల రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి బాలయ్య, జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు, బోడ సునీల్, కందుకూరి శ్రీను, గంగరాజు పాల్గొన్నారు.

నాగారం : రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కర్నాటక రాష్ట్ర ఎమ్మెల్సీ నారాయణస్వామి, తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ అన్నారు. సోమవారం మామిడిపల్లి, ఫణిగిరి, శాంతినగర్, పస్తాల, పసునూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యామల కిరణ్‌కుమార్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు పాల్గొన్నారు.

దాడులు చేయడం తగదు

ఆత్మకూర్ (ఎస్) : అధికారాన్ని అడ్డం పెట్టుకొని అగ్రకులాల నేతలు బహుజనులపై దాడులకు పాల్పడితే సహించేది లేదని బీఎస్పీ జిల్లా నాయకుడు కేషబోయిన మల్లయ్య యాదవ్ హెచ్చరించారు. సోమవారం నెమ్మికల్‌లో మాట్లాడారు. బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్‌పై మంత్రి అనుచరులు దాడులకు పాల్పడడం హేయమైన చర్య అన్నారు. కార్యక్రమంలో బొల్లే సైదులు, భారీ అశోక్, ఎంపీటీసీ మల్లయ్య, చంద్రయ్య, రామనర్సు పాల్గొన్నారు.

తొమ్మిదిన్నరేళ్లలో ఎంతో అభివృద్ధి

● ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

తిరుమలగిరి : తొమ్మిదిన్నరేళ్లలో తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ పాలనలో ఎంతో అభివృద్ధి చెందిందని తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం జలాల్‌పురం, అనంతారం, నందాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నంత వరకు తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టరని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో 24 గంటల కరెంటు ఇస్తున్నట్లు తెలిపారు. 2014 కంటే ముందు తుంగతుర్తి నియోజకవర్గంలో ఎలాంటి పరిస్థితులు ఉండేవో, ప్రస్తుతం ఎలా ఉన్నాయో గమనించాలని ప్రజలకు సూచించారు. కేసీఆర్ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తరువాత పింఛన్లు 5 ఏళ్లలో రూ.3వేల నుంచి రూ.5 వేలకు పెరుగుతాయన్నారు. తెల్ల రేషన్ కార్డులు ఉన్న వారందరికీ రూ.5 లక్షల బీమా వర్తిస్తుందని తెలిపారు. 2024 మార్చి తరువాత వంట గ్యాస్ సిలిండర్ రూ.400లకే ఇస్తామని అన్నారు. సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా మహిళలకు నెలకు రూ.3 వేలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, ఎంపీపీ స్నేహలత, మున్సిపల్ చైర్‌పర్సన్ రజనీరాజశేఖర్, దేవాలయం చైర్మన్ ముత్తినేని సత్యం, ఎంపీటీసీ రంగమ్మ, సర్పంచ్‌లు మహేష్, మోహన్‌బాబు, కౌన్సిలర్లు అనసూయరాములు, భాస్కర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



జలాల్‌పురంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్

సుదర్శన రుద్ర చండీయాగం

అర్వపల్లి : మూడోసారి కేసీఆర్ సీఎం కావాలని, తుంగతుర్తిలో హ్యాట్రిక్ విజయం సాధించాలని కోరుతూ బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్-కమల దంపతులు అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో సోమవారం సుదర్శన రుద్ర చండీయాగం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన పదిమంది రుత్వికులచే చండీ పారాయణ హోమం జరిపారు. యాగానికి ముందు దేవాలయంలో కిషోర్ దంపతులు, జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక-యుగంధర్‌రావు, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్-మాజీ ఎంపీపీ మనీషా దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ రజాక్, మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు మన్నె లక్ష్మీనర్సయ్యయాదవ్, మొరిశెట్టి ఉపేందర్, బొడ్డు రామలింగయ్యయాదవ్, పందిరి యుగంధర్, స్థానిక సర్పంచ్ బి.సునీతారామలింగయ్య, ఎంపీటీసీ కె. పద్మ శ్రీనివాస్, అనిరెడ్డి శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

గాదరి కిషోర్‌ను గెలిపించాలని ప్రచారం

తిరుమలగిరి : ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి గాదరి కమల కోరారు. సోమవారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, కౌన్సిలర్లు ప్రియలతా రాముగౌడ్, శ్రీలత, పత్తెపురం సరిత పాల్గొన్నారు.

తుంగతుర్తి : మంచతండా గ్రామ పంచాయతీ పరిధిలోని ధరావత్‌తండా, నక్కభిక్షంతండా, లకుపతితండా, తెల్లకాకులతండాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు సోమవారం తిరుమలగిరిలో గాదరి కిషోర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో యాకునాయక్, ధరవత్ శ్రీను, నవీన్, భాస్కర్, సంతోష్, శేఖర్, సుమన్, దేవా, చిరంజీవి, గణేష్, రమేష్, దీవు, పూర్ణ, లింగ, సోములు, సోమన్న, బిచ్చ తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లి : చండీదేవికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కిషోర్-కమల దంపతులు



తుంగతుర్తి : తిరుమలగిరిలో కిషోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కార్యకర్తలు



తిరుమలగిరిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కిషోర్ సతీమణి కమల

బీఆర్ఎస్‌తోనే సంక్షేమ ఫలాలు

● మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో అన్నివర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని బొట్యా తండా, తుమ్మల పెన్‌పహడ్, కోటపాడు, శెట్టి గూడెం, అస్లాతండా గ్రామాల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. దామోదర్ రెడ్డికి ఓటేస్తే హత్యా రాజకీయాలు, గ్రామాల్లో సమాధులే మిగిలాయని విమర్శించారు. పట్టణంలో చిన్న వ్యాపారులు సైతం దామోదర్ రెడ్డి అనుచరుల దాదాగిరికి బలయ్యారని అన్నారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి వస్తే ఇప్పటివరకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఇంకా చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు తుడి నరసింహారావు, కొణతం సత్యనారాయణ రెడ్డి, లింగా నాయక్, శేఖర్ రెడ్డి, పానుగంటి లలిత, కావ్య, నర్సిరెడ్డి, కానుగ శ్రీనివాస్, ఇంద్రారెడ్డి, ఏడుకొండలు, బెల్లంకొండ ఎల్లయ్య, వీరారెడ్డి పాల్గొన్నారు.

కోటపహాడ్‌లో ఉద్రిక్తత..

కోటపహాడ్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల తోపులాట తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. జగదీష్‌రెడ్డి ప్రచారం నిర్వహించే సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రచార రథం ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చింపివేశారు. దీంతో బీఆర్ఎస్ నాయకులే ఫ్లెక్సీ చింపారంటూ కాంగ్రెస్ కార్యకర్తలు మంత్రిని అడ్డగించే ప్రయత్నం చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట చోటుచేసుకుంది. పోలీసులు సర్ది చెప్పడంతో కాంగ్రెస్ నాయకులు అక్కడినుంచి వెళ్లారు.



మాట్లాడుతున్న మంత్రి జగదీష్ రెడ్డి

బీఆర్ఎస్‌లోకి యువత వలసలు

సూర్యాపేట : అభివృద్ధిని చూసి యువకులు బీఆర్ఎస్‌లోకి వలసలు వస్తున్నారని మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. గాంధీనగర్ ఎస్సీ కాలనీకి చెందిన శ్రీకాంత్, రుత్విక్ యాకోబు, విజయ్, మధు, అనిల్‌తో పాటు వందలాది మంది అంబేద్కర్ యూత్ సభ్యులు సోమవారం మంత్రి జగదీష్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మరోవైపు కాంగ్రెస్ నాయకుడు అనంతల శ్రీనివాస్‌గౌడ్ ఆ పార్టీని వీడి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. 31వ వార్డు నుంచి కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు రాపర్తి నాగరాజుతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా వారిని జగదీష్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. కౌన్సిలర్ దిలీప్ రెడ్డి, రఫీ, జనార్దన్, అనంతల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి మాట్లాడుతూ పేటను దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దడం తన లక్ష్యమని అన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా



సూర్యాపేట పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న సంకినేని వెంకటేశ్వరరావు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు

● సూర్యాపేట బీజేపీ అభ్యర్థి సంకినేని

దురాజ్‌పల్లి : కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల పాలనలో సూర్యాపేట నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపుతానని బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని వీవీ ఎంక్లేవ్ టౌన్షిప్, కుడ కుడ రోడ్డు నుంచి శంకర్ విలాస్ వరకు ప్రతి షాప్, ఇంటింటికీ వెళ్లి బీజేపీ పథకాలను, మేనిఫెస్టోను ఓటర్లకు వివరించారు. గత పాలకుల అవినీతిని తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు. సేవ చేయడానికి మీ ముందుకు వస్తున్నానని, ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన పరిపాలన అందిస్తానని తెలిపారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఆహార భద్రత కార్డు ఇప్పిస్తానని, పట్టణంలో అడ్డగోలుగా విధించే ఇంటి పనులను సమీక్షింపజేస్తానని తెలిపారు. ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నాభి శిల (బొడ్రాయి)ను సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఒక హెల్ప్ లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేసి వెంటనే పరిష్కరిస్తానని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని అన్నారు. నిరుద్యోగుల కోసం ఆరు నెలలకు ఒకసారి జాబ్ మేళాల నిర్వహించి ఉద్యోగాలు కల్పిస్తానని తెలిపారు. నిరుద్యోగులకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ తరగతులు కల్పించి ఉద్యోగాలు ఇస్తామన్నారు. మున్సిపాలిటీ అధికారుల నుంచి వేధింపులు, బెదిరింపులు రాకుండా చూస్తామని అన్నారు. చిరు వ్యాపారులకు ముద్రా రుణాలు ఇప్పిస్తానని, సొంత ఇళ్లు లేని పేదలందరికీ ఇళ్లు కట్టించే బాధ్యత తీసుకుంటానని తెలిపారు.

బీజేపీలో పలువురి చేరిక..

పట్టణంలోని 38వ వార్డుకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు, 9, 7వ వార్డుల బీఆర్ఎస్ కార్యకర్తలు సోమవారం బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో దంతాల రాజు, కల్పన, మునగాల సతీష్, అనుములపూరి నాగయ్య, పేరుమళ్ల చక్రపాణి, బండారు సైదులు, అనుములపూరి రేణుక, కంభం ఉపేందర్, వీరితో పాటు సుమారు 400 మంది ఉన్నారు.

కిషోర్ గెలుపు కోసం ప్రచారం

నూతనకల్ : ఎమ్మెల్యే కిషోర్ గెలుపు కోరుతూ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్ రెడ్డి, సర్పంచ్ కొంపెల్లి రాంరెడ్డి, బాణాల సత్యనారాయణరెడ్డి, తొట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్వపల్లి : గాదరి కిషోర్ హ్యాట్రిక్ విజయం ఖాయమని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. సోమవారం అడివెంలలో ప్రచారం నిర్వహించారు. తిమ్మాపురంలో వైస్ఎంపీపీ మారిపెద్ది భవాణిశ్రీనివాస్‌గౌడ్, జాజిరెడ్డిగూడెంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్, కాసర్లపహాడ్‌లో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బొడ్డు రామలింగయ్యయాదవ్ ప్రచారం సాగించారు.

బీఆర్ఎస్‌లో చేరిక

తిమ్మాపురం గ్రామానికి చెందిన తన్నీరు మహేష్, మామిడి వెంకన్నతో పాటు కొంతమంది సోమవారం వైస్ ఎంపీపీ మారిపెద్ది భవాణిశ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు.

నాగారం : కిషోర్‌ను గెలిపించాలని సోమవారం నాగారం, డి.కొత్తపల్లి, వర్ధమానుకోట, నర్సింహులగూడెం తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, వైస్ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, కడియం పరమేశ్వర్, యారాల నర్సింహారెడ్డి, ఈరేటి అంజయ్య, ఆంజనేయులు, సైదులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : సూర్యతండాలో బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భిక్షం, రమేష్, రాము, రవి, రాజేందర్, తార, సరోజ, సాలమ్మ, కళ్యాణి పాల్గొన్నారు.

అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ గెలవాలి

సూర్యాపేట : అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ గెలవాలని మంత్రి జగదీష్‌రెడ్డి సతీమణి సునీత అన్నారు. సూర్యాపేటలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జగదీష్ రెడ్డికి మద్దతుగా సోమవారం 22, 36వ వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ప్రజలకు మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో అన్ని వార్డుల్లో సీసీలు, డ్రెయినేజీలు, పార్కులు వంటి మౌలిక వసతులు సమకూరాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గండూరి ప్రవళిక ప్రకాష్, రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, మోత్కూరి సందీప్, తండు సైదులు, గోనె అశోక్, సల్మా పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేసి జగదీష్‌రెడ్డిని గెలిపిద్దాం

నియోజకవర్గాన్ని అతివేగంగా అభివృద్ధి చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూర్యాపేట న్యాయవాదులు అన్నారు. సోమవారం వారు 18వ వార్డు బలరాంతండాలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు నల్లగుంట్ల అయోధ్య, సూర్యాపేట బార్ అసోసియేషన్ సభ్యుడు గొండ్రాల అశోక్, సీనియర్ న్యాయవాది మోదుగు వెంకటరెడ్డి, సీనియర్ న్యాయవాదులు తల్లమల్ల హసేన్, రేగటి లింగయ్యగౌడ్, పిట్టల వెంకటేశ్వర్లు, జిలకర చంద్రమౌళి, దొంతరబోయిన నారాయణ, కంచుకొమ్ముల వెంకట్, హనుమాన్‌సింగ్, అబ్దుల్ లతీఫ్, ఇబ్రహీం, రేగటి శంకరయ్య, తాళ్లపల్లి సత్యనారాయణ, అనుములపురి సైదులు, మురళి, చిప్పలపల్లి చిరంజీవి, వంశీ, మీసాల శ్రీనివాస్, బి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



36వ వార్డులో ప్రచారం చేస్తున్న సునీత

పెన్‌పహాడ్ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి జగదీష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం దోసపహాడ్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, మామిడి అంజయ్య, దంతాల వెంకన్న, కొండేటి రాంబాబు, జగన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

చివ్వెంల : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు మేనిఫెస్టోను వివరించారు. కారు గుర్తుకు ఓటేసి మంత్రి జగదీష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవినీతిదే రాజ్యం



జల్మాలకుంట తండాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతున్న రాంరెడ్డి దామోదర్‌రెడ్డి



కాంగ్రెస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

పెన్‌పహాడ్ : పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవినీతి రాజ్యమేలిందని, సూర్యాపేటలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని మాజీ మంత్రి, సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. సోమవారం మహ్మదాపురం, దుబ్బతండా, మేగ్యాతండా, రత్యా తండా, ధర్మాపురం, రంగయ్యగూడెం, భక్తాళాపురం, నూర్జహాన్‌పేట, గూడెపుకుంట, జల్మాలకుంట తండా తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికీ మేలు జరిగిందన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపించి సోనియాగాంధీకి బహుమతిగా ఇవ్వాలని కోరారు. అనంతరం దుబ్బతండాలో బీఆర్ఎస్ నాయకురాలు, మాజీ ఎంపీపీ భూక్య పద్మతోపాటు భక్తాళాపురం, జల్మాలకుంట గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆర్డీఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కర్నాటక ఎమ్మెల్యే కోణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు, మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్టా రాంరెడ్డి, పెద్దిరెడ్డి రాజా, మాజీ ఎంపీపీలు జ్యోతి, పద్మ, మాజీ జెడ్పీటీసీ పిన్నాని కోటేశ్వర్‌రావు, సర్పంచ్ రాయిరాల శోభారాణి, కోనం వెంకన్న, చింత వెంకటేశ్వర్లు, సంధ్యారెడ్డి, బెల్లంకొండ శ్రీరాములు, కేశవులు, భూక్య సందీప్ రాథోడ్, జామ, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మద్దతు ఆర్డీఆర్‌కే

పెన్‌పహాడ్ : సూర్యాపేట అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికే నియోజకవర్గ టీడీపీ మద్దతు ప్రకటించిందని టీడీపీ నియోజకవర్గ నాయకుడు నాతాల రాంరెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. తెలుగుదేశం తీసుకున్న నిర్ణయం మేరకు టీడీపీ అభిమానులు, కార్యకర్తలు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాడోజు జనార్దనచారి, మల్లయ్య, ధరావత్ వెంకన్న, గాజుల వెంకన్న, చిలుకమర్రి గోవింద్, గోపయ్య, హుస్సేన్, రామస్వామి, జానయ్య, సోమన్న పాల్గొన్నారు.

బీజేపీని గెలిపిస్తే సుపరిపాలన అందిస్తాం

తిరుమలగిరి : బీజేపీ తెలంగాణలో అధికారంలోకి వస్తే సుపరిపాలన అందిస్తామని బీజేపీ నాయకుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు బూర నర్సయ్య గౌడ్ అన్నారు. సోమవారం తిరుమలగిరిలో బీజేపీ మేనిఫెస్టో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుత బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అవినీతిలో నంబర్ వన్, అభివృద్ధిలో చివరి స్థానంలో ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులే తప్ప.. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రం, గ్రామాల్లో చేసింది శూన్యమని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో జరిగిన అవినీతిపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య, పట్టణ అధ్యక్షుడు హన్మంతు, కడియం కళ్యాణ్, వై.ధీన్‌దయాళ్, యాదగిరి, జ్యోతి, మహేందర్, చిరంజీవి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని ఎంఈఓ బి.బాలునాయక్ అన్నారు. అక్షర ఫౌండేషన్, అస్తిత్వ ఎన్‌జీఓ సంయుక్త ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్ఎస్ గ్రంథాలయానికి జనరల్ నాలెడ్జితో పాటు వివిధ రకాల 100 పుస్తకాలను బహూకరించారు. వాటిని ఎంఈఓ బాలునాయక్ సోమవారం గ్రంథాలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ యాస రాంకుమార్ రెడ్డి, ఇన్‌చార్జ్ హెచ్ఎం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు మంజుల, ఇందిర, పీడీ సోమయ్య, రాజ్యలక్ష్మి, ప్రసన్న, ఉమ, రజని, వెంకటేశ్వర్లు, లింగస్వామి, వీరప్రసాద్, వెంకట్, చంద్రకళ, జలెందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

రామచంద్రయ్య సమక్షంలో బీజేపీలో చేరిక



తిరుమలగిరిలో బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కడియం రామచంద్రయ్య

తిరుమలగిరి : అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. సోమవారం తిరుమలగిరిలో వివిధ గ్రామాలకు చెందిన పలువురు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వై.ధీన్‌దయాల్, ఎం.యాదగిరి, హన్మంతు, సుభాష్‌రెడ్డి, సోమయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : మామిడిపల్లి ఆవాసం హరిశ్చంద్ర తండాలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు సోమవారం తుంగతుర్తి బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పూల్‌సింగ్, లకుపతి, బీమ్లా, లక్ష్మణ్, శ్రీను, రమేష్, బీకోజీ, ఉపేందర్, విక్రంలకు కడియం రామచంద్రయ్య పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మొల్కపురి చిరంజీవి, పేరాల అర్జున్, శ్యాం, లక్ష్మీనారాయణ, మొల్కపురి రాము తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : బీజేపీని గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య సతీమణి సరస్వతి అన్నారు. సోమవారం జాజిరెడ్డి గూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, బండారి శైలజ, కూర శంకర్, మారపాక రాములు తదితరులు పాల్గొన్నారు.